జాబ్‌మేళాకు విశేష స్పందన

మొక్కలు నాటుతున్న రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 10. ప్రభాతవార్త ఃఃః

నేటి నుంచి రాఘవేంద్రస్వామి స్వామి ఆరాధన మహోత్సవాలు

శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

తూంకుంట సమీపంలోని శ్రీ గాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీ రాఘవేంద్రస్వామిజి 351వ ఆరాధన మహోత్సవాలు ఈ నెల 11నుంచి 14వ తేదీ వరకు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకలు పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్‌విఎల్‌ఎన్ మూర్తి పేర్కొన్నారు. 11న గురువారం సాయంత్రం 5గంటలకు ధ్వజరోహణం, గోపూజ, ధాన్యపూజ కార్యక్రమాలతో ఆరాధన మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 12న శ్రీరాఘవేంద్రస్వామి పూర్వారాధన, ఉదయం నుంచి సాయత్రం వరకు ఆరాధన నిత్యపూజలు జరుగనున్నాయి.13న శ్రీరాఘవేంద్రస్వామి మధారాదన, ప్రత్యేక పూజలు, 14న శ్రీరాఘవేంద్రస్వామి ఉత్తరాధన ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోవాలని ఆయన సూచించారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల వారితో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి కూడ భక్తులు పాల్గొనటం జరుగుతుందన్నారు.

శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఉప్పరిపల్లి గ్రామ సమీపంలో శ్రీపెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం జరుగుతున్నందున బుధవారం దాతల చేయూతతో 109వ బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత అలుగోలు వెంకటరమణ, మేరి, కూతుళ్లు సాయి సుకన్య, బింధుశ్రీ, శ్రీపెద్దమ్మ తల్లి గుడి సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న ఉప్పరిపల్లిలో శ్రీపెద్దమ్మతల్లి ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అన్నదాతలు శ్రీపెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉప్పరిపల్లి గ్రామ ప్రజలతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు కూడ పాల్గొని పక్కనే ఉన్న శ్రీపెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు శ్రీపెద్దమ్మతల్లి గుడి సేవా సమితి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం నుంచి వచ్చే నిధుల వివరాలు ఇవ్వండి

పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల పూర్తి వివరాల కోసం తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డికి శామీర్‌పేట మండల బిజెపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డిని కలిసి కేంద్రం నిధుల వివరాలు తెలుపాలని బిజెపి నాయకులు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, నాయకులు మేడబోయిన నర్సింగ్‌రావు, నీరుడి అశోక్, గోదా వినోద్‌కుమార్, శేఖర్, రమేశ్, తదితరులు పాల్గొనగా దీనిలో గ్రామ నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి కూడ పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

బొంరాస్‌పేట్,ఆగస్టు10ప్రభాతవార్త ః ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట, బోట్లోనితాండకు చెందిన కాంగ్రేస్‌పార్టీ నాయకులు బుధవారం నాడు 20 మంది నాయకులు కండువాకప్పి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు తమ గ్రామాలకు ఎమ్మేల్యే సహకారంతో సిసి,బీటీ రోడ్డులు మంజూరు చేయడం, తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చూసి పార్టీలో చేరుతు న్నారన్నారు. బోట్లోని తాండకు కాంగ్రేస్‌పార్టీకి చెందిన ఉపసర్పంచ్ సూర్యనా యక్, మెట్లకుంట గ్రామానికి చెందిన శ్రీశాంత్‌రెడ్డి,మైపాల్‌రెడ్డితో పాటు 20మం ది టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి,టీటీ రామునాయక్,సదర్శన్‌రెడ్డి, మహేష్, దేశ్యానాయక్, నారా యణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నేహ్రూనాయక్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరం

యాచారం, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరమని గునగల్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హేమీమా పేర్కొన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడి ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం దెబ్బతినడంతో పాటు పలు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగి ఉండే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మొక్కలు నాటిన సిఐ సుధీర్‌కుమార్, ఎంపిపి,జడ్పీటిసి, సర్పంచు, తదితరులు

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు

మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు

ప్రతాప సింగారంలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి తదితరులు

ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

శామీర్‌పేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగ వనమహోత్సవంను పురస్కరించుకుని మొక్కలను శామీర్‌పేట పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్‌కుమార్, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,ఎంపిడిఓ జి.వాణి, సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మొక్కలను నాటారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలో 75సంవత్సరాల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగ ప్రభుత్వ సూచనల మేరకు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి మొక్కలను నాటారు. అలియాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచు గుర్క కుమార్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం జరిగింది. సిఐ సుధీర్‌కుమార్‌తో పాటు ఎస్ఐలు వీరశేఖర్, రవికుమార్, పోలీస్ సిబ్బంది కూడ పాల్గొని మొక్కలను నాటారు. అదే విధంగ యాదారం గ్రామంలో గ్రామ సర్పంచు వై.సుజాత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. దీనిలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అద్రాస్‌పల్లిలో...

మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగ వన మహోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో వనమహోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి వి.హరికమురళీగౌడ్, సర్పంచు బి.లలితనర్సింలు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, ఉపసర్పంచు జహంగీర్, పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొని మొక్కలను నాటారు.గ్రామ ప్రజ లు కూడ పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

75ఏళ్ల స్వతంత్ర్య భారతంలో స్వతంత్ర్య భారత ద్విసప్తహ వజ్రోత్సవాలను ఊరువాడ, ఇంటింట ఘనంగా నిర్వహించాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. ద్విసప్తహ వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని కక్కులూరు గ్రామంలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్రీడా ప్రాంగణంలో 75 మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర, త్యాగాలకు ప్రతీకగా ఈ ఏడాది స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి జాతీయ పతాకాన్ని అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో పంపిణీ చేస్తారన్నారు.మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బి.మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ భానూరి మమతజీవన్‌రెడ్డి, ఎంపీటీసీ కరు ణాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దారు సైదులు, ఎంపీడీవో అనురాధ, విద్యావేత్త మల్లారెడ్డి, సీనియర్ నాయకులు రమేష్‌యా దవ్, వార్డు సభ్యులు రమేష్, శేరి నర్సింలు,భాస్కర్, కృష్ణ ఉన్నారు.

ఘట్‌కేసర్ రూరల్‌లో..

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త: మండలంలోని ప్రతాప సింగారంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మొక్కలు నాటి నీళ్లు పోశారు. భారత దేశ స్వాతంత్ర్య రజోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలునాటి పెంచాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడానికి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివశంకర్, కార్యదర్శి నరేశ్, వార్డు సభ్యులు మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో..

బొంరాస్‌పేట్,ఆగస్టు10ప్రభాతవార్త ః 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలో భాగంగా బుధవారం నాడు ఏర్పుమళ్ళ, బాపల్లితాండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు దేశభక్తి పాటల పోటీలను నిర్వహించారు. పాటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో కార్యదర్శులు, సర్పంచ్‌లు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటడం జరిగింది.ఉపాధ్యాయులు పద్మారావు,గౌరారం గోపాల్,నీలకంఠం, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులచే ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న బల్వంత్‌రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి

విద్యార్థులను ఆదుకునేందుకు దాతల ముందుకు రావాలి

-ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి పిలుపు

చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త

కందవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం చేవెళ్ల మండల కందవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సీనియర్ నాయకుడు సోలిపురం బల్వం త్‌రెడ్డి చేతులమిదూగా బ్యాగులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భం గాముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యను పటిష్టం చేసేందుకు తాను ఎల్లప్పుడు సహకారం చేస్తామన్నారు. పాఠశాలలోని పేద విద్యార్థుల చదువుకు ఎం సహాయం చేసేందుకైన ముందుంటామన్నారు. పాఠశాలలో చదివిన నేను ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నానని, ప్రతి ఒక్కరు కూడ బాగ చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన మం తు సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం సిద్ధంగా ఉన్నామని చేవెళ్ళ మండల సీనియర్ నాయకుడు సోలిపురం బల్వంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎంసి చైర్మన్ మోసిన్, గ్రామ వార్డు మెంబర్ చంద్రయ్య, నర్సింలు, నవీన్, రామచందర్, ప్రధానోపాధ్యాయుడు బి.నరేందర్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్,రమాణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తూర్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

అజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో కొత్తూర్ చౌరస్తాలో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... 75సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో మన దేశ స్వాతంత్ర్య సమరంలో ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన ఎంతో మంది సమరయోధులకు నివాళులర్పించి ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జెండా ఎగరవేయాలని ఈ దేశ ప్రగతికి పునరంకితం కావాలని దేశ సమగ్రతను కాపాడాలన్నారు. బుధవారం కొత్తూర్‌లో దుకాణాదారులకు జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు పక్కన పండ్ల దుకాణాదారులకు జాతీయ జెండాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే దేశ భక్తి ఇమడింపజేయాలన్నారు. పార్టీలకతీతంగా ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలన్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం ప్రగతి పథంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న సందరా ఫ్నిని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలు సైతం భారతదేశాన్ని అనుసరిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి అమ్దపురం నర్సింహ్మగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రణదీర్‌గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పిట్టల శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు జగన్, కార్యదర్శి కోస్గి మల్లేష్, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏనుగు ప్రేమేందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శివనాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేందర్, నాగని నవీన్ కుమార్, రాజురెడ్డి శ్రీశైలం, మహేష్, పాశం సురేష్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్

పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త: ఆగస్టు 15 నాటికి స్వాతంత్రం పొంది 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు (గురువారం) తలపెట్టిన ఫ్రీడం రన్ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ పిలుపునిచ్చారు. ఉదయం 6-30 గంటలకు పెద్దేముల్ చౌరాస్తా నుంచి మారెపల్లి గేటు వరకు నిర్వహించే ప్రీడం రన్ కార్యాక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులతో పాటు ప్రతి గ్రామం నుంచి 10 మంది చొప్పున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతనంగా ఎన్నికైన మండల యువజన కాంగ్రెస్ కమిటీకి నియాయకపత్రం అందజేస్తున్న దృశ్యం

చేవెళ్ళ మండల యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక పూర్తి

చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త

చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ కమిటి ఎన్నిక పూర్తి చేశామని చేవెళ్ల మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గం అధ్యక్షుడు గుడిపల్లి పెంటారెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాలాల మహేశ్వర్‌రెడ్డి,రెడ్డి మదుసూదన్ గుప్తా, పెంటయ్య గౌడ్, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంత, మండల పార్టీ వీరేందర్‌రెడ్డి, కార్యదర్శి గుండాల రాములు, పిఎసిఎస్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డిల అధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఎన్నిక చేయడం జరిగిదన్నారు. ఉపాధ్యక్షుడులుగా కందికొండ మహేందర్‌రెడ్డి, జైన్ రామ్‌రెడ్డి, తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులుగా గణపురం తరుణ్, ధవల్‌గారి కరుణాకర్‌రెడ్డి,సహాయ కార్యదర్శులుగా ఎస్.మహేదర్, పడాల బాబుకుమార్ పుట్ట, మహమ్మద్ రఫ్‌క్, కార్యదర్శులుగా బేకరీ దామోదర్, కందికొండ పృద్వీ, పుప్పాల సరేందర్, గౌరారం విష్ణువర్ధన్, చింతకింది అరుణ్ కుమార్‌రెడ్డి,బ్యాగరి వినయ్, మండల సోషల్ మిడియా కన్వీనర్‌గా ఆలూరు వెంకటేష్‌లను ఎన్నికున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటిని బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అతిథి గృహం ముందు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, బాలయ్య, సత్యం, హనిఫ్ బాయ్, యాదగిరి, పాషా, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని కలిసిన చేవెళ్ల బిఎస్పి కార్యవర్గం

బిఎస్పి వైపే అన్ని వర్గాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు

చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండా ఎగరవేస్తాం : విజేయ్ ఆర్యా క్షత్రియా

హైద్రాబాద్‌లోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి పూలబొకేను అందజేస్తున్న నాయకులు

మొయినాబాద్ అగస్టు10, ప్రభాతవార్త : వచ్చేఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండా ఎగరవేస్తామని బిఎస్పి సీనియర్ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ విజయ్ ఆర్యా క్షత్రియ అన్నారు, బుదవారం చేవెళ్ల కార్యవర్గ సభ్యులతో విజెయ్ ఆర్యా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిశారు, ప్రవీణ్ కుమార్ నెలరోజుల విదేశి పర్యటన సందర్భంగా ఆయనను కలిసి సంతోష కరమైన ప్రయాణం కావాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిఎస్పి జెండాను ఎగరవేస్తామని ఎన్నికల్లో కచ్చితంగా బిఎస్పి పార్టీ వైపు అన్ని వర్గాల ప్రజలు చూస్తున్నారని ఆర్ఎస్పి పేర్కొన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పై మోపుతున్న నిత్యవసర ధరలు ప్రజా ప్రయోజనాలను మరిచి, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టుల పేరుతో మెగా కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వం అంబనీ, అదానీలకు ప్రజా దన్నాన్ని కమీషన్‌ల కోసం కట్టబెట్టి వాటి బారాన్ని సామాన్య ప్రజల పై మోపుతుందన్నారు, ఈ సందర్భంగా విజెయ్‌ర్యా మాట్లాడుతూ డా.ఆర్ ప్రవీణ్ కుమార్ తన ఉన్నత పదవిని తునప్రాయంగా వదిలి అగ్రవర్ణ పార్టీలు తమ అవసరాల కోసం జెండాలను మోపించుకుంటు వారి హక్కులను కాలరాస్తున్న ఎస్సి,బిసి, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలను వంచించి అధికారాన్ని అనుభవిస్తున్న పార్టీల వెతిరేకిస్తు వాటికి బుద్ధి చెపడానికి నిరుపేదల గోంతుకై బడుగు బలహీణ వర్గాలకు అధికారం కట్టబెట్టడానికి నిరంతరం తన ప్రయాణాన్ని కోనసాగిస్తున్న ఆర్ఎస్పి, బిఎస్పి వెంట బహుజనులందరు నడుస్తున్నారని ప్రగతి భవన్ పై నీలి జెండాను ఎగరవేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు రాజమహేంద్ర వర్మ, ఇన్‌చార్జ్ అబ్రహమ్‌లింకన్, ఉపాధ్యాక్షుడు కర్రె శ్రీశైలం, జె. చందు ట్రెజరర్ , జామ చెంద్రం జనరల్ సెక్రటరి, చేవెళ్ల ప్రభుచరణ్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు, సిఎచ్ శ్రీనివాస్ శాబాద్ మండల అధ్యక్షులు, శంకర్ పల్లి ఎ.నాగేష్‌బాబు, నవాపేట్ సుదాకర్, గోపాల్, మాసగళ్ల అరుణ్, భాస్కర్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ న్యాలటి హరి తధితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న పోలీస్ సిబ్బంది

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్

షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని షాబాద్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. వన మహోత్సవం భాగంగా బుధవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తన సిబ్బందితో కలిసి పోలీస్ ఇన్స్పెక్టర్ ఆశోక్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రకృతిని కాపాడేది కేవలం చెట్లేనని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు బాల్‌రాజ్, మహేష్‌రెడ్డి, ఏఎస్సై శంకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

చేవెళ్ళ, ఆగస్టు 10, ప్రభాతవార్త

చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను మండలంలోని కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కు కట్ చేసి ఘనంగా జన్మదినం జరుపుకున్నారు. టిపిసిసి సంయక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శులుగా మదుసూదన్‌గుప్తా, పెంటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండాల రాములు తదితరులు పాల్గొన్నారు.

మాలకుంటను పరిశీలించిన జడ్పీటీసీ

షాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన భార వర్షాలకు నిండిపొంగి ప్రవహిస్తున్న కక్కులూర్ మాలకుట చెరువు అలుగును జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో అనురాధతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్ తదితరులు చెరువు నీరు రోడ్డుపై నుండి ప్రవహించడంతో కక్కులూరు, కేసారం, అంతారం తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగతున్నట్లు చెప్పారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. వారి అభ్యర్థన మేరకు వెంటనే కల్వర్టు నిర్మాణానికి నిధులను అందిస్తానన్నారు. అలాగే మండలంలోని ప్రమాదకరంగా ఉన్న రోడ్లకు అవసరమైన నిధులను వెంటనే ఇస్తామని వివరించారు.

ప్రతి ఓటరుకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలి

మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ఫారం 6బి నమూనాలను అందిస్తున్న ఆర్ఐ

పెద్దేముల్, ఆగస్టు 10, ప్రభాతవార్త: గరుడ యాప్‌లో ప్రతి ఓటరుకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయాలని మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాల బిఎల్‌ఓతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటరుకు ఆధార్‌కార్డుతో అనుసంధానం చేయడంతో పాటు మరణించిన, వలస వెళ

టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న బిజెవైఎం నాయకుడు

మంత్రి సమక్షంలో టిఆర్ఎస్ గూటికి...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే వాటిని రద్దు చేయాలనే బిజెపి నాయకులు భవిష్యత్‌లో ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల బిజెవైఎం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం హైదారాబాద్‌లో మంత్రి హరీష్‌రావు సమక్షంలో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి కి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాను కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపిపై విరక్తి చెందిన టిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. బిజెపి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. బిజెపి నాయకులు చెప్పే మోసం మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ

జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, అగస్టు 9, ప్రభాతవార్త : వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో జాతీయ జెండాలను మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లు మాట్లాడుతూ అగస్టు 15న ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. హెచ్ఐసీసీలో సిఎం కెసిఆర్ ప్రసంగాన్ని ప్లే చేసి వచ్చిన వారికి వినిపించారు. ఈ కార్ యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్‌లో జండాల పంపిణీకి శ్రీకారం

జాతీయ జండాను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త: వజ్రోత్సవాలను పురష్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాలమేరకు జాతీయ జండాల పంపిణికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శ్రీకారం చుట్టారు. మంగళవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో జండాల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి జాతీయ జండాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాతంశెట్టి వీరమణి, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, డప్పూర్ సర్పంచ్ రవితో పాటు నాయకులు బోడ భాస్కర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అదికారులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలి

గణేష్‌పల్లిలో జాతీయ జెండాలను పంపిణీచేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

మర్కుక్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం అన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని గణేష్‌పల్లిలో మంగళవారం సర్పంచ్ లక్ష్మిశ్రీరాములు, ఎంపిటిసి నరేందర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాను పంపిణీ చేశారు. అలాగే ఎర్రవల్లి, నర్సన్నపేట, అంగడికిష్టాపూర్, చేబర్తి, ఇప్పలగూడెం, పాతూరు, పాములపర్తి, మర్కుక్, భవానందపూర్, శివారు వెంకటాపూర్, దామరకుంట, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి, వర్ధరాజ్‌పూర్, గంగాపూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ జెండా విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

-గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

బయ్యారంలో జాతీయజెండాలతో ర్యాలీనిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

గజ్వేల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ జెండా విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి దాసరి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిడిఓ మశ్చేందర్, ఎంపిఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, స్థానిక ఎంపిటిసి అనురాధ, టిఆర్ఎస్ నాయకులు అల్లం కస్పారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, కొలిచెలిమి కుమార్, పంగ మోహన్ బాబు, భాస్కర్, రాములు, ఎల్లం, మల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

కొనసాగుతున్న భజన కార్యక్రమాలు

న్యాల్‌కల్, ఆగస్టు 9, ప్రభాతవార్త: హిందువులు పవిత్ర మాసంగా జరుపుకునే శ్రావణమాసాన్ని పురష్కరించుకుని మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామంలో శ్రీ రామలింగేశ్వర, శ్రీ మహాత్మా బసవేశ్వర ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు రాత్రిళ్లు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రావణ మాసంలో భజనలు, పూజలు, దైవనామస్మరణ చేస్తే పరమాత్ముడు కరుడిస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం.

15న ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలి

మంత్రి తన్నీరు హరీశ్‌రావు

ములుగు, ఆగస్టు 9 (ప్రభాతవార్త): 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ములుగు గ్రామంలో సర్పంచ్ బట్టు మాధవిఅంజిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికి జెండాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మంత్రి స్వయంగా ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ జహంగీర్, గడా అధికారి ముత్యంరెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు గ్రామస్థులకు జాతీయ జెండా విశిష్టత, ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ జెండాను ఆగస్టు 15న ప్రతి ఒక్కరూ ఇంటిపై ఎగురవేయాలని, ఈ తరం యువతకు స్వతంత్ర పోరాట యోధుల

జాతీయ జెండాను అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

గురించి తెలియజేసేలా ఈ వజ్రోత్సవ వేడుకలను అందరూ ఘనంగా జరుపుకోవాలని గ్రామస్తులకు, మండల నాయకులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత పోలీసు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మఅర్జున్‌గౌడ్, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ సలీం, తెరాస రాష్ట్ర యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ నరేష్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసిలు ప్రవీణ్, హరిబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాల కమ్యూనిటీ భవనం కోసం స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

కొండపాక, ఆగస్టు 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందని మాల కులానికి కమ్యూనిటి భవనం అవసరమని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళారు. బుధవారం మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు నూనె కుమార్, సర్పంచ్ అరెపల్లి మహదేవ్ ఆధ్వర్యంలో మాల కమ్యూనిటీ భవనం నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పిఆర్ఎఈ తిరుపతిరెడ్డి, ఎంపిటీసీలు గురజాడ బాలాజీ, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాంమోహన్, నాయకులు పిల్లి నాగరాజు, జగపతి యాదగిరి, మాల సంఘం నాయకులు తలారి ఎల్లం, మెరుగు కుమార్, మెరుగు నర్సింగరావు, నాగరాజు, చందం, ప్రేమ్ చందు, యాదగిరి, రాజు, శ్రీనివాస్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగియనున్న మొదటి దశ పాదయాత్ర

జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: జయహో జహీరాబాద్ నినాదంతో సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ నిర్వహిస్తున్న పాదయాత్ర బుధవారంతో మొదటి దశ పూర్తికానుంది. జహీరాబాద్ పట్టణం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్ మండలాల మీదుగా బుధవారం జహీరాబాద్ మండలానికి చేరుకోనుంది. బుధవారం మండలంలోని హోతి(బి) గ్రామంలోని మాజీ మంత్రి స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ సమాది వద్ద ఢిల్లీ వసంత్‌తో పాటు పాదయాత్ర బృందం నివాళులు అర్పించనుంది. మొగుడంపల్లి గ్రామంలో రైతుల కోసం, తెలంగాణ కోసం చేసిన త్యాగాలను ఢిల్లీ వసంత్ గుర్తు చేసుకుంటూ తనను వచ్చే శాసన సభ ఎన్నికల్లో అసెంబ్లి మెట్లు ఎక్కేలా ఆశీర్వదించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామంలో నిర్వహించిన పీర్ల పండగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదయాత్రలో ఎల్ జనార్ధన్, షబ్బీర్ హుస్సేన్, ఇజాజ్ పాష, , యాసర్ ఖాన్, లక్ష్మారెడ్డి, దస్తగిర్, అశోక్‌పాటిల్, అప్జల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గాంధీ సినిమా చూపించిన పోలీసులు

విద్యార్థులను సినిమా థియోటర్‌లోకి పంపిస్తున్న పోలీసులు

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్, అక్కన్నపేట ఎస్ఐలు సజ్జనపు శ్రీధర్, తాండ్ర వివేక్‌లు హుస్నాబాద్,అక్కన్నపేట మండలాలలోని జిల్లలగడ్డ ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు మహాత్మజ్యోతిరావుపూలే పాఠశాల(పోతారం)కెజివిబి అక్కన్నపేటలోని విద్యార్థులకు హుస్నాబాద్‌లోని వెంకటేశ్వర కళామందిర్‌లో గాంధీ సినిమాను చూపించారు. ఈ సందర్భంగా స్వతంత్ర పోరాటంలో చోటుచేసుకున్న సంఘటనలు,స్వతంత్ర్యం కోసం మహానాయుల త్యాగాలు విద్యార్థులకు తెలిసేందుకు ఈ సినిమాను చూపించడం జరిగిందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా పీర్ల పండుగ

ప్రజ్ఞాపూర్‌లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

గజ్వేల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజ్ఞాపూర్‌లోని తిమ్మక్‌పల్లిలో లాల్‌సాబ్ పీర్‌ను ఊరేగింపు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఇమాంఖాసీంతో పాటు మరో రెండు పీర్లను ఊరేగించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పీర్లను ఊరేగించి చెరువు వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలోని మదీనా మజీద్ వద్ద ముస్లిం సోదరులు షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి నాయకులు నవాజ్‌మీరా మాట్లాడుతూ హిందూ ముస్లీంలు ఐక్యతతోనే మొహర్రం పండుగ జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కులమతాలకతీతంగా గజ్వేల్ పట్టణంలోని పలు వీధుల్లో పీర్ల పండుగను కోలాహలంగా నిర్వహించారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): చిన్ననాడు కలిసి చదువుకున్న మిత్రుడు కొద్ది రోజుల క్రితం మృతిచెందడంతో వారి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన కోనేటి రామకృష్ణ గత వారం రోజుల క్రితం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు అంతా కలిసి వారి కుటుంబానికి రూ.10వేల విలువైన కిరాణ సామాగ్రిని, రూ.5వేల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి మిత్రున్ని కోల్పోవడం చాలా బాధాకరమని, మిత్రుని కుటుంబసభ్యులకు ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, నవీన్‌రెడ్డి, గణేష్, శ్రీకాంత్, దశరథ, సంపత్, శివకృష్ణ, నర్సింలు, నాగరాజు, వంశీధర్‌రెడ్డి, రాజు, రాజశేఖర్, ఎండి.ఇంతియాస్, నజీర్, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ చేస్తున్న ఆర్డీవో జయచంద్రారెడ్డి

అందరం ఒక్కటై దేశ భక్తిని చాటుదాం : ఆర్డీవో

హుస్నాబాద్, ఆగస్టు 9,ప్రభాతవార్త : అందరం ఒక్కటై దేశభక్తిని చాటుకుందామని ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగారాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆర్డీవో జయచంద్రారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగరవేయడంతో పాటు ప్రతీ ఇంటికి జాతీయ పతాకం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవిరవీందర్, కోమటి స్వర్ణలత, చిత్తారి పద్మ, భూక్య సరోజన,రత్నమాల,వాల సుప్రజనవీన్‌రావు,శ్రీలత,గోవింద రవి,దొడ్డి శ్రీనివాస్,రాజు,వల్లపు రాజు,మిర్యాల రమేష్,బొజ్జ హరీష్,భాగ్యరెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని పాదయాత్ర..ప్రత్యేక పూజలు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త : కరోనా బారిన పడిన ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కోలుకున్న సందర్భంగా మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిగురుమామిడి నుండి హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లిలోగల రాజరాజేశ్వర ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించి పూజలు చేశ్మారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎంపిపి కొత్త వినిత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ కరోనా నుండి కోలుకున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన పూర్తిస్థాయిలో కోల్కోని త్వరలో ప్రజాక్షేత్రంలోకి రావాలని పొట్లపల్లి రాజేశ్వరునికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవిందర్,పార్టీ మండల అధ్యక్షుడు అంజయ్య, ప్యాక్స్ చైర్మెన్ రమణారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి,వైస్ ఎంపిపి తిరుపతి,ఎంపిటిసిలు తిరుపతి,రాజేశంతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, ఆగస్టు 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని కాన్గల్ గ్రామంలో వివిధ కారణాలవల్ల మృతిచెందిన ముడికశివ్వొళ్ల మల్లయ్య, కాముని రాముని కుటుంబాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుత ప్రజలక ఎలాంటి ఇబ్బంది వచ్చిన తాను అండగా ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ అరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. అయన వెంట పార్టీ నాయకులు అక్కం స్వామి, గాంధారి నరేందర్‌రెడ్డి, రేపాక తిరుపతి, భూపాల్‌రెడ్డి, స్వామియాదవ్, కొండల్‌రెడ్డి, సత్తయ్య, వడ్ల సత్తయ్య, బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, రెడ్డి అంజిరెడ్డి, నాగిరెడ్డి, నర్సింలు, రాజేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, దేశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

వర్గల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): యువజన కాంగ్రెస్ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించడంతోపాటు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు

గజ్వేల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న వారి ఇళ్ళపై జాతీయ జెండాలు ఎగురవేయాలని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో కలిసి ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తులను స్మరించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఇంటిపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఆయన వెంట 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కొంగల వేణు, రమేష్, గుండు మల్లేశం, బుడుగుల నవీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జెండాలను పంపిణీచేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

వెంకట్రావుపేటలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

మత సామరస్యానికి ప్రతీక మోహర్రం పండుగ

తొగుట, ఆగస్టు 9, ప్రభాతవార్త: మత సామరస్యానికి మోహర్రం పండుగ ప్రతీకగా నిలుస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడీపల్లి రాంరెడ్డి అన్నారు. మోహర్రం పండుగ సందర్భంగా వెంకట్రావుపేటలో జరిగిన పీర్ల పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందువులు, ముస్లింలు కలిసి పండుగను జరుపుకుంటారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పీర్ల పండుగ స్ఫూర్తిని నిజ జీవితంలో అందరూ అచరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా యువకులు పీర్లను వీధులలో డప్పు చప్పుళ్లతో ఊరేగించారు.

జహీరాబాద్ మండలంలో...

పీర్లను ఆటపాటల మధ్య ఊరేగిస్తున్న దృశ్యం

జహీరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త: మొహరం పండగను జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో అందంగా ముస్తాబు చేసిన పీర్లను యువకులు ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని కసాప్‌గల్లి నుంచి నాగులకట్ట, గడి తదతర ప్రాంతాల్లో పీర్లను ఊరేగింపు చేశారు. పీర్ల పండగను పురష్కరించుకుని నియోజకవర్గంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి రఘు, పట్టణ ఎస్‌ఊఐ తోట భూపతి, రూరల్ సిఐ భరత్‌కుమార్, ఆయా ఠాణాల ఎస్ఐల తగు విధంగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

జగదేవ్‌పూర్ మండలంలో...

చాట్లపల్లిలో మొహర్రం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): మండలంలోని ఇటిక్యాల, వట్టిపల్లి, చాట్లపల్లి, తీగుల్‌నర్సాపూర్, బస్వాపూర్ తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ధట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు మట్కీలు తీసి కోరిన కోరికలు నెరవేరాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగానికి ప్రతీక అని, భక్తిశ్రద్ధలతో జరుపుకునేది పీరీల పండుగ అని, కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగ మొహర్రం అన్నారు.

కొండపాక మండలంలో...

కొండపాక, ఆగస్టు 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని లకుడారం, కోనాయిపల్లి, మాత్‌పల్లి, మాంగోల్, కొండపాక, మర్పడ్గ, సిర్సనగండ్ల, దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, బందారం తదితర గ్రామాల్లో బుధవారం మొహరం (పీర్ల) పండుగను హిందువులు, ముస్లింలు ఘనంగా నిర్వహించారు.

వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి : ఎంపిపి, జడ్పీటీసీ

మాట్లాడుతున్న ఎంపీపీ అనితశ్రీనివాస్

రాయపోల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మంగళవారం రాయపోల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలలో దేశభక్తి పెరిగేలా ఈ నెల 20వ తేది వరకు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ద్వారా మండలంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ప్రభుత్వ అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తూ రోజువారిగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, ఎంపీవో లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుబందు మండల కో-ఆర్డినేటర్‌గా సుధాకర్‌రెడ్డి

జగదేవ్‌పూర్, ఆగస్టు 9 (ప్రభాతవార్త): మండల పరిధి

మహనీయులు తెచ్చిన స్వాతంత్ర్యమిదీ

ఆజాదీకా గౌరవ్ యాత్రలో డీసీసీ అధ్యక్షుడు టీఆర్ఆర్

తాండూరు నుంచి మూడు రోజుల పాదయాత్రకు శ్రీకారం

యాత్రలో పాల్గొన్న నాయకులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఎందరో మహనీయుల త్యాగాల ఫలమే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఈ ఫలాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆజాదీకా గౌరవ్ యాత్రలో భాగంగా మంగళవారం తాండూరులో శ్రీకారం చుట్టారు. మూడు రోజుల పాటు సాగే ఈ యాత్ర తాండూరు, కొడంగల్, పరిగి నియోజకవర్గాల మీదుగా 11 నాటికి వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న టీఆర్ఆర్ మాట్లాడుతూ మన దేశం నుంచి బ్రిటీష్ పాలకులను తరిమివేసేందుకు ఎంతోమంది ప్రాణాలు అర్పించారని కొనియాడారు. అతివాద, మితవాద సిద్ధాంతాలతో తెల్లవారికి వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తు చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఎందరో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్నారు. చివరకు 1947 ఆగష్టు 14న అర్ధరాత్రి తెల్ల దొరలు దేశాన్ని వదిలి వెళ్లారని తెలిపారు. అప్పటి పోరాటంలో పాల్గొనని వారు కూడా నేడు దేశభక్తి గురించి మాట్లాడటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మన పాలకులు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ యాత్ర విజయవంతం చేసేందుకు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని రామ్మోహన్‌రెడ్డి కొనియాడారు. యాత్రలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సునీతారావు, డీసీసీ డెలిగేట్ ధారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్, జనార్ధన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, యాలాల మండల పార్టీ అధ్యక్షుడు భీమయ్య, మహిళా పార్టీ అధ్యక్షురాలు శోభారాణి, కౌన్సిలర్లు వరాల శ్రీనివాస్‌రెడ్డి, మమతా, భీంశంకర్, వైస్ ఎంపీపీ మధులత, యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల మన్నన్, బంటు వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

యాలాల, ఆగష్టు 9, ప్రభాతవార్త : యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం యాలాల మండలంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణపూర్ కూడలి వద్ద డీసీసీ అధ్యక్షుడు టీ.రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజనులే పిల్లర్లని టీఆర్ఆర్ కొనియాడారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడాలని, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల మన్నన్, సతీష్‌రెడ్డి, బంటు వేణు, రాజవర్ధన్‌రెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

మైనింగ్ ఆక్రమణదారులపై కేసు నమోదు

తలకొండపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ సమీపం గల మైనింగ్‌ను ఆక్రమించే ప్రయత్నించి పలువురులపై తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జల మహేశ్‌తోపాటు పలువురులపై ఎస్సై శివశంకర వరప్రసాద్ తెలిపారు. వివరాలలోకి వెళితే... చీపునుంతల గ్రామ సమీపంలోని మైనింగ్‌పై గ్రామస్తులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈమైనింగ్‌పై ప్రజలు తీవ్ర ఆరోపణలు సైతం చేస్తున్నారు. కాగా మైనింగ్ స్థలాన్ని ఆక్రమించాలని మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జల మహేశ్‌తోపాటు రమేశ్, బాబు అమ్మా, చంద్రయ్య, జంగయ్య, రంజీ లక్ష్మిబాయి, పరమేశ్‌తోపాటు మరో 8మంది ప్రయత్నించగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివశంకర ప్రసాద్ తెలిపారు.

రైతులు తప్పనిసరిగా రైతుభీమా నమోదు చేసుకోవాలి

బొంరాస్‌పేట్, ఆగస్టు 9, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రైతుభీమా నమోదుకు ఆగస్టు 12వ తేది వరకు చివరి అవకాశం ఇవ్వడం జరిగిందని బొంరాస్‌పేట్ మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మావతితెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 22వ తేది వరకు రిజిస్ట్రేషన్ అయిన రైతులకు మాత్రమే రైతుభీమాను నమోదు ఇప్పటి వరకు నమోదు చేసుకోని రైతులు ఈ నెల 12వ తేది వరకు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ అవకాశంను రైతులందరు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.రైతులు రైతువేదిక కార్యలయంకు స్వయంగా వచ్చి నేరుగా దరఖాస్తు సంబంధిత ఎఈఓకు అందించాలని అన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

యాచారం, ఆగస్టు 9, ప్రభాతవార్త : దళితుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండల కెవిపిఎస్ నాయకులు కావలి జగన్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కెవిపిఎస్ మూడవ రాష్ట్ర మహాసభలు ముగింపు అనంతరం మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారం కోసం కెవిపిఎస్ నిరంతరం ముందుంటుందన్నారు. తమ ఎజెండా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని, మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల మీద రాబోయే రోజుల్లో కెవిపిఎస్ దళిత కుటుంబాల పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాస్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, మండల కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి దంతుక పెద్దయ్య, నానక్‌నగర్ సర్పంచ్, జిల్లా నాయకులు అల్లంపల్లి నరసింహ, ఆనంద్, యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

పేద విద్యార్థికి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం

కొత్తూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త : నిరుపేద కుటుంబంలో జన్మించిన గిరిజన యువకుడు కష్టపడి బీఎస్సీ వరకు చదివాడు. ఉన్నత చదువులు చదివేందుకు కష్టపడి ఐఐటీలో సీటు సాధించాడు. ఐఐటీలో చేరాలంటే అతని ఆర్థిక పరిస్థితులు వెక్కిరించాయి. ఉన్నత చదువులు చదవాలన్న తన ఆశ నెరవేరదన్న బెంగతో కొట్టుమిటాడుతున్న గిరిజన యువకునికి టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ఆర్థిక సహాయం అందజేసి మానవత్వంలో చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే....మండల పరిధిలోని వైఎం తండా గ్రామపంచాయతీ పరిధిలో గల పులిచెర్ల కుంట తండాకు చెందిన పాత్లావత్ లోక్య, డోలి వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. వారి కుమారుడు మహేష్ చిన్ననాటి నుండి చదువుల్లో చురుకుగా ఉండేవాడు. అచ్చంపేట గురుకుల కళాశాలలో బీఎస్సీ మైక్రో బయాలజీ పూర్తి చేసి అతడు పై చదువుల కోసం రాసిన ఎంట్రన్స్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి హౌరా జిల్లా పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఐఐటీలో సీటు సాధించాడు. కళాశాలలో చేరేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో స్థానిక గిరజన నాయకులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మె సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విద్యార్థి చదువు నిమిత్తం 20వేల రూపాయల నగదు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉన్నత చదువులు చదివి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. అవసరమైన దృష్ట్యా మరింత ఆర్థిక సాయం అందజేస్తానని ఆయన విద్యార్థికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచుల మండల అధ్యక్షులు జె.సంతోష్‌నాయక్, రవినాయక్, చిర్రా సాయిలు, బి.సత్తయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, నాయకులు చిర్ర మధుసూదన్‌రావు, గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న దాతలు

ఈ నెల 11న ఫ్రీడమ్‌రన్‌ను విజయవంతం చేయాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త : ఈ నెల 11న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్‌రన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు గురువారం ఉదయం 7 గంటలకు జిల్లా హెడ్‌క్వార్టర్ కీసరలో ఆర్డీవో కార్యాలయం నుంచి కీసర చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వరకు ఫ్రీడమ్‌రన్‌ను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్రీడమ్‌రన్ కార్యక్రమానికి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, క్రీడాకారులు,యువజన సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ హరీష్ తెలిపారు.

గ్రామ గ్రామాన మువ్వెన్నల జెండాల పంపిణీ

కీసర : కీసరలో సర్పంచ్ నాయకపు మాధురి, బోగారంలో సుంకరి కవిత జైహింద్‌రెడ్డి, గోదుమకుంటలో ఆకిటి మహేందర్‌రెడ్డి, కరీంగూడలో కౌకుట్ల గోపాల్‌రెడ్డి, రాంపల్లిదాయరలో గరుగుల ఆండాలు మల్లేష్, అంకిరెడ్డిపల్లిలో మోర విమల, తిమ్మాయిపల్లిలో పిడిశెట్టి పెంటయ్య, నర్సంపల్లిలో సనాల సత్తమ్మ, యాద్గార్‌పల్లిలో పుట్ట రాజు ముదిరాజుల ఆధ్వర్యంలో మువ్వెన్నల జెండాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ ఎంపిడిఓ పద్మావతి, ఎంపిఓ మంగతాయారు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జెండాతో ఊరెగింపుగా తిరుగుతున్న ఎంపిపి ఇందిర,ఎంపిడిఓ పద్మావతి,సర్పంచ్ ధర్మేందర్

తెలంగాణలో కోటి 25 లక్షల జెండాను ఇవ్వడమే లక్ష్యం

జాతీయ జెండాను ప్రతి పౌరుడు ఎగురవేయాలి

జాతీయ జెండాలను ఉచితంగా పంపణీ చేస్తున్నాం

తెలంగాణలో జెండాలను తయారు చేయడం గర్వంగా ఉంది

విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడి

చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త బి తెలంగాణా రాష్ట్రంలో కోటి 25 లక్షల జెండాలను తయారు చేయడమే లక్ష్యంగా ఉందని, జాతీయ జెండాలను తెలంగాణలో తయారు చేయడం గర్వ కారణమని, భారత దేశంలోని ప్రతి పౌరుడు జాతీయ జెండాలను ఎగురవేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావవస్తుండంతో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను మంగళవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిరవ్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి మాట్లాడుతూ కోటి 25 లక్షల జెండాను అందించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారని, జెండాలను తయారు చేయడం తెలంగాణకు గర్వకారణమన్నారు. స్వాతత్ర్యం కోసం అమరులు చేసిన త్యాగం మరువలేదనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోదులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోదుల అశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గ్రామ పంచాయతీలల్లో కూడ జెండా పండుగను జరగుపుకోవాలన్నారు.జీవితంలో మంచి పనులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి ఒక జెండా ఇవ్వాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామ పంచా యతీల్లో పనులు కూడ జరగుతున్నాయని, గ్రామ పంచాయతీలల్లో పార్కులను కూడ ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.రక్ష బందం కూడ కలిసి వస్తుందని, జెండా పండుగలో డ్వాక్రా మహిళలను బాగస్వాములను చేయాలన్నారు. సిఎం తీసుకున్న నిర్ణయాలు ఎంతగానో గుర్తుండి పోతయన్నారు. రైంతు బందు, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను తీసుకువచ్చారన్నారు.ప్రతి ఒక్క ఇంటి మిద ఈ నెల 16వ తేది వరకు జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య,డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్,మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు మర్పిల్లి క్రిష్ణారెడ్డి, రంగారెడ్డి,వీరస్వామి, నర్సింలు, శ్రీకాంత్‌ముదిరాజ్, సర్పంచులు సురేందర్ పాల్గొన్నారు.

పట్టువదలని విక్రమార్కులు!

సీటు ఎక్కేందుకు ఒకరు.. దిగకుండా మరొకరు

నిత్యం రాజధాని బాటపట్టిన నేతలు

ముదిరి పాకానపడిన మున్సిపల్ రాజకీయాలు

అభివృద్ధి ధ్యాస మరిచిన ప్రజాప్రతినిధులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూరు, వికారాబాద్ మున్సిపల్ రాజకీయాలు ముదిరి పాకాన పడుతున్నాయి. సీటు ఎక్కేందుకు ఒకవర్గం ప్రయత్నిస్తుండగా, దిగకుండా మరోవర్గం మారాం చేయడం జిల్లాలో చర్చనీయంగా మారింది. ఐదేండ్ల పాలనలో రెండున్నరేళ్ల పాటు ఒకరికి, మిగిలిన రెండున్నరేళ్ల పాటు మరొకరికి చైర్‌పర్సన్ పదవి కేటాయిస్తూ టీఆర్ఎస్ అధిష్టానం అప్పట్లో కుదుర్చిన ఒప్పందం ఇప్పుడు చెల్లుబాటు కావడం లేదు. క్రమశిక్షణ పార్టీగా చెప్పుకొనే టీఆర్ఎస్‌లో రాజకీయ లుకలుకలు రచ్చకెక్కడం విశేషం. తాండూరు సిట్టింగ్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ గుప్తాను దించేసి వైస్‌చైర్‌పర్సన్ దీపా నర్సింహులు కోసం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఆయన వర్గీయులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. స్వప్నకు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అండదండలు ఉండటంతో ఆమె పదవి నుంచి దిగే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్న విషయం తెలిసిందే. ఇక వికారాబాద్ మున్సిపాలిటీలో సిట్టింగ్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ గుప్తాను దించేసి మాజీ చైర్‌పర్సన్ పుష్పలతారెడ్డిని కూర్చోబెట్టాలని ఎమ్మెల్యే ఆనంద్, ఆయన వర్గీయులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆమెకూ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అండదండలు ఉన్నట్లు తెలుస్తున్నది. టీఆర్ఎస్ పెద్దలు కుదిర్చిన ఒప్పందం ప్రకారం గత నెల 27న వారిరువురూ పదవి నుంచి దిగి పోవాలి. కానీ రెండు వారాలు గడిచిపోయినా వారు కుర్చీ దిగేందుకు ససేమిరా అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ఇక ఈ పదవిపై ఆశలు పెట్టుకున్న చైర్‌పర్సన్ అభ్యర్థుల తరపున నేతలు పట్టు వదలని విక్రమార్కుల్లా నిత్యం హైదరాబాద్‌కు చక్కర్లు కొడుతున్నారు. నిత్యం పెద్ద మొత్తంలో ఖర్చులు భరించాల్సి వస్తోందని తెలుస్తున్నది. ఒకరోజు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ దర్శనం లభించడం లేదని, మరోసారి మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి కలువలేదని నిరాశ నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. వీరందరూ అప్పాయింట్ మెంట్ లభిస్తే ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి చిక్కడుదొరకడు అన్న విధంగా తయారైనారు. ఈ నేతలు హైదరాబాద్‌కు వెళితే మహేందర్ తాండూరు పర్యటనలో ఉంటున్నారు. ఇలా దాగుడుమూతల రాజకీయం మధ్య ప్రజాప్రతినిధులు అభివృద్ధి మాట మరిచిపోయారు. ఇప్పటికే ఎంపీ రంజిత్‌రెడ్డి ఈ వ్యవహారంపై చేతులెత్తేశారని సమాచారం. ఇక తలసాని నిర్ణయంపై కుర్చీ భవితవ్యం ఆధారపడి ఉంది. ఒకవైపు మనుగోడులో జరిగిన రాజకీయ పరిణామాలు, మరోవైపు చికోటి ప్రవీణ్ కాసినో వ్యవహారం సంచలనం సృష్టించాయి. టీఆర్ఎస్‌లోని కొంతమంది నేతలను ఇరకాటంలో పెట్టాయి. తెలంగాణలో తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల మాదిరిగా మరో ఏడింటిలో ఇలాంటి ఫిఫ్టీ ఫిఫ్టీ ఒప్పందం ఉందని చెబుతున్నారు. ఈ తొమ్మిది మున్సిపాలిటీలపై కేటీఆర్ నిర్ణయంపై తీసుకునే అవకాశాలు ఉన్నాయి. తలసాని శ్రీనివాసయాదవ్ ఇటీవల ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో పాటు కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితో కూడా మాట్లాడినట్లు సమాచారం. తాండూరు, వికారాబాద్‌పై సరైన నిర్ణయం తీసుకునేలా సోదరున్ని ఒప్పించాలని నరేందర్‌రెడ్డికి సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా ఉండగా ఇటీవల వికారాబాద్ మున్సిపల్ సమావేశంలో చైర్‌పర్సన్ మంజుల దిగిపోవాలని టీఆర్ఎస్ కౌన్సిలర్లు గొడవకు దిగారు. అందుకు ప్రతిగా చైర్‌పర్సన్ కూడా ధీటుగానే జవాబు ఇచ్చారు. తాను పదవి నుంచి దిగిపోనని, తాను పెట్టిన ఖర్చుల లెక్కలు అధిష్టానం వద్ద తేల్చుకుంటానని బాహాటంగా ప్రకటించడం నేతలను ఇరకాటంలో పడేసింది. తాండూరు చైర్‌పర్సన్ దిగని పక్షంలో వైస్‌చైర్‌పర్సన్ వర్గీయులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వ్యూహరచన చేసినట్లు సమాచారం. మూకుమ్మడి రాజీనామాలు చేసి అధిష్టానాన్ని ఇబ్బంది పెట్టాలని ఎమ్మెల్యే రోహిత్‌వర్గీయులు స్కెచ్ వేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా రెండున్నరేండ్లుగా అభివృద్ధికి దూరమవుతున్న మున్సిపాలిటీలకు దండిగా నిధులు తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటింటా జాతీయ జెండా ఎగురవేద్దాం..దేశ ఐక్యతను చాటుదాం

జెండాలను ప్రదర్శిస్తున్న బిజేపీ నాయకులు

పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ ఎం. శరత్ చంద్రారెడ్డి

జెండాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

జెండాలను పంపిణీ చేస్తున్న నాయకులు

జెండాను పంపిణీ చేస్తున్న మేఘమాల ప్రభాకర్‌గుప్త

పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ముల్లి పావని, కమిషనర్ వసంత

షాద్‌నగర్, ఆగస్టు 9, (ప్రభాతవార్త) : ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి ప్రపంచ దేశాలకు దేశ ఐక్యతను చాటి చెప్పాలని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆజాద్ అమృత్ కా మహోత్సవ్‌ను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా జాతీయ జెండాను ఎగురవేయాలని శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బీజేపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన అన్నారు. హర్ ఘర్ తీరంగాలో భాగంగా ఈనెల 12, 13, 14, 15 తేదిల్లో బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహిస్తున్నామని బీజేపీ కార్యకర్తల ఇండ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని కోరారు. సీనియర్ నాయకుడు అందెబాబయ్య మాట్లాడుతూ...ఆగస్టు 15న ప్రతి గ్రామంలో, ప్రతి తాండల్లో ప్రతి ఒక్కరూ తమ, తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎరగవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశోక్‌గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి, భూపాల్‌చారి, నరసింహాగౌడ్, వంశీకృష్ణ, మనోహర్‌రెడ్డి, మోట శ్రీనివాస్, చెట్ల వెంకటేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, రిషికేశ్, నరసింహాయాదవ్, నాగరాజు, శ్రీశైలం, వెంకటేష్ యాదవ్, లక్ష్మయ్యగౌడ్, సుధాకరప్ప, సత్యం మాణిక్యం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల గ్రామ పంచాయతీలకు జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంపీటీసీలు భార్గవకుమార్‌రెడ్డి, భీష్వ రామకృష్ణ, యాదయ్య, శ్రీశైలం, రాజునాయక్, అరుణవెంకట్‌రెడ్డి, సర్పంచు ముస్సిపల్ కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, అబ్బవతి సరితస్వామి, మోటుపల్లి పోచమ్మ, బద్దం మమత, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, దాసరి శంకర్, బి. శకుంతల, మేనేజర్ నర్సింహులు, ఎఈ. నరేశ్, టీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, టీఆర్ఎస్ నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, జితేందర్ నాయక్, బి. రాజేశ్వర్ రెడ్డి, కొర్రెముల గ్రామంలో జరిగిన జాతీయ జెండా పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో. అరుణ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, మాటూరి సుష్మ, జువ్వ స్వామి, గొబ్బరి లక్ష్మి, యు. సత్యనారాయణ, వంగాల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్ : బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఎంపిపి హేమీబాయి ఎంపిడివో పాండు అధ్వర్యంలో మండల పరిషత్ కార్యలయం అవరణలో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి నారాయణరెడ్డి,ఎంపిటీసి శ్రావణ్‌గౌడ్, సేవాలాల్ సంఘం నాయకులు దేశ్యానాయక్, నేహ్రూనాయక్, పాల్గొన్నారు.

పెద్దేముల్ : పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లకు యంపిపి టి.అనురాధరమేష్ జాతీయ జెండాలను అందజేసారు. యంపిపి టి.అనురాధ మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాటం చేసిన సమర యోధుల స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో యంపిడిఓ లక్ష్మప్ప, యంపిఓ సుష్మ, మండల ఆర్ఐ రాజిరెడ్డి, ఆయా గ్రామల సర్పంచ్‌లు ద్యావరి విజయమ్మ, వీరప్ప, హైదర్, చంద్రప్ప, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పూడూరు ; మండల పరిషత్తు కార్యాలయంలో జడ్పీటీసీ మలిపెద్ది మేఘమాలప్రభాకర్‌గుప్త మహిళలకు జాతీయ జెండా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తులను ఈతరం యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సల్మాచేగం,ఎంపిడిఓ ఉమాదేవి, ఎంపిఓ, మండల పరిషత్తు సూపరింటెండెంట్ వరలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిపల్లి : ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని, జాతీయ సమైక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్ య్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి రఘువర్ధన్‌రెడ్డి, ఏనుగు మనోరంజన్‌రెడ్డి, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే 25వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవిందర్ తదితరులు డివిజన్ ప్రజలకు జాతీయ జెండాలను పంపిణి చేశారు.

ఘట్‌కేసర్ : ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కమిషనర్ వసంత కౌన్సిలర్లతో కలిసి ప్రజలకు జెండాలను అందజేస్తూ పతాకావిష్కరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్